నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

శనివారం, 20 జనవరి, 2024 | పేజీలు - 4

## అంగన్వాడి టీచర్ బ్రెయిన్ డెడ్..

- చికిత్సకు లక్షలు ఖర్చు
- అభయ హస్తం కోసం ఎదురుచూపు
- ఇబ్బందులు పడుతున్న విజయ శ్రీ టీచర్ కుటుంబం



వివరాలు 2లో



# జర్నలిస్టుల సమస్యలు.. పరిష్కరించాలి

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వర్కింగ్ జర్నలిస్టులు

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) జనవరి 19:** పట్టణ కేంద్రంలో శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి  కేంద్రంలోని స్థానిక వర్కింగ్ జర్నలిస్టులు మర్యాద పూర్వకంగా కలిసి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిచినందుకు అభినందనలు తెలిపి పూల బొకేలను అందించి జర్నలిస్టుల సమస్యలకు సంబంధించిన వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి  ఝాన్సీ రెడ్డి సంయుక్తంగా మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టే వివిధ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యవంతం చేయడంలో మీడియా పాత్ర ఎనలేనిదని కొనియాడుతూ.. పట్టణ కేంద్రంలో వర్కింగ్ జర్నలిస్టులు ఎలాంటి వేతనం లేకుండా వివిధ పత్రికలలో పనిచేస్తూ అద్దె ఇండ్లలో ఉంటూ తమ కుటుంబాలను పోషించుకుంటున్న జర్నలిస్టుల సమస్యలను త్వరలోనే పరిష్కరించడం జరుగుతుంది అని తెలుపుతూ అర్హులైన ప్రతి జర్నలిస్టుకి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను

మిగతా2లో

# ఘనంగా స్వామివారి పల్లకి సేవ ఊరేగింపు



- పాప నాశనం వద్ద వేద మంత్రాలతో త్రిశూలం స్నానం
- భజన కీర్తనలతో మార్మోగిన ఉమామహేశ్వర పుణ్యక్షేత్రం
- తండోపతండాలుగా తరలివస్తున్న భక్తులు, ప్రజలు
- ఉమామహేశ్వర కొండపై ప్రైవేటు వాహనాలు బందు,  ఆర్టీసీ బస్సులకు అనుమతి
- మైనార్టీ మహిళలు స్వామివారి సన్నిధిలో ప్రత్యేకపూజలు

2లో

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, జనవరి 19:** ఈనెల 15వ తేదీ నుండి ఉమామహేశ్వర పుణ్యక్షేత్రంలో ఘనంగా స్వామివారి బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగగా కొనసాగుతున్నాయి. ప్రతిరోజు స్వామి వారికి వివిధ అలంకరణలతో వేద పండితుల మంత్రోత్సవాల మధ్య స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

### అచ్చంపేటలో మంత్రి దామోదర్ రాజనర్సింహ

# పర్యటన

**అచ్చంపేట, నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, ఆర్ భరత్, జనవరి 19:** అచ్చంపేట పట్టణానికి ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ పర్యటన సందర్భంగా అచ్చంపేట పట్టణంలో  పలు అభివృద్ధి కార్యక్రమాలకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తో కలిసి పలు శంకుస్థాపనలు చేస్తారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. అదేవిధంగా మంత్రి పర్యటన నేపథ్యంతో అధికారులు అభివృద్ధి కార్యక్రమాల పనులను ఏర్పాటు చేస్తున్నారు.



# ఘనంగా స్వామివారి పల్లకి సేవ ఊరేగింపు

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, జనవరి 19:** ఈనెల 15వ తేదీ నుండి ఉమామహేశ్వర పుణ్యక్షేత్రంలో ఘనంగా స్వామివారి బ్రహ్మోత్సవాలు కన్నుల పండుగగా కొనసాగుతున్నాయి. ప్రతిరోజు స్వామి వారికి వివిధ అలంకరణలతో వేద పండితుల మంత్రోత్సవాల మధ్య స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

**భక్తి భజన కీర్తనలతో ఉమామహేశ్వరం కొండపై స్వామివారి ఊరేగింపు.....**

శుక్రవారం స్వామి వారి పల్లకి సేవ కార్యక్రమంలో భాగంగా ఊరేగింపుగా వేద పండితుల మంత్ర ఉత్సవాల నడుమ బ్యాండు భజంత్రీల చప్పట్లతో కన్నుల పండుగగా కొండపైన స్వామివారి సన్నిధి నుండి పాపనాశనం వరకు ఊరేగింపుగా తీసుకువెళ్లడం జరిగింది. పాప నాశనం గుండం దగ్గర ఆలయ కమిటీ చైర్మన్ కందూరి సుధాకర్, ఈవో శ్రీనివాసరావు సమక్షంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం త్రిశూల స్నానం పూజ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో వందలాదిగా భక్తులు పాల్గొని పల్లకి సేవను మోసుకుంటూ స్వామివారి చెంతకు చేరుకున్నారు.




**మైనార్టీ మహిళలు పెద్ద ఎత్తున పరమశివునికి ప్రత్యేక పూజలు.....**

అజ్రత్ నిరంజన్ షావలి దర్గా ఉత్సవాలు రంగాపూర్ గ్రామంలో జరుగుతుండడంతోపాటు అక్కడికి వచ్చిన ముస్లింలు పెద్ద ఎత్తున ఉమామహేశ్వర క్షేత్రానికి చేరుకొని స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాలు ప్రతి ఏటా హిందూ ముస్లిం అనే తేడా లేకుండా కన్నుల పండుగ కొనసాగుతున్నాయి.

**రంగాపూర్, భోగ మహేశ్వరం, కొండపైకి ప్రత్యేక బస్సులు.....**

ప్రతి సంవత్సరం ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాల సందర్భంగా అచ్చంపేట ఆర్టీసీ బస్సులు రంగాపూర్ ఉత్సవాల నుండి ఉమామహేశ్వరం బ్రహ్మోత్సవాల సందర్భంగా కొండపైకి ప్రత్యేక బస్సులను అచ్చంపేట ఆర్టీసీ తరఫున నడిపిస్తున్నారు. ఈ ఉత్సవాల సందర్భంగా మొత్తం 25 బస్సులను నడిపిస్తున్నామని డిపో మేనేజర్ తెలిపారు. అచ్చంపేట నుండి రంగాపూర్ వరకు 10 బస్సులు, రంగాపూర్ జాతర నుండి భోగ మహేశ్వరం వరకు 5 బస్సులు, భోగ మహేశ్వరం కిందికొండ నుండి ఉమామహేశ్వరం కొండపైకి 10 బస్సులను నడిపిస్తున్నామని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ప్రతి ఏటా ఈ ఉత్సవాల సందర్భంగా వేలాది మంది భక్తులు తరలివచ్చి ఉమామహేశ్వర క్షేత్రంలో ప్రత్యేక పూజలు ఆచరించిన అనంతరం ఆహ్లాదకరమైన వాతావరణంలో భక్తులు సేద తీర్చుకుంటున్నారు. ప్రకృతి రమణీయమైన వాతావరణం, కిలకిల రాగాలు పలికే నల్లమల్ల అడవి అందాలు, జాలువారి జలపాతం లో భక్తులు గంటలకు స్వామివారి సన్నిధిలో సేద తీర్చుకుని ఆనంద డోలికల్లో మునిగితేలుతుంటారు. ఈ ఉత్సవాలకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది.





## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి




(మొదటిపేజీ తరువాయి)

మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టులు కొమ్ము దేవేందర్, వెల్తూరి పూర్ణ రామచందర్, మహమ్మద్ అమీర్, పెందోట కిషన్ రావు, నల్లపు రాజు, ధారావతు రాజేందర్,బందు మహేందర్,మహంకాళి శ్రీనివాస్,రాయిశెట్టి ఉపేందర్, వెల్తూరి మల్లేశం,మడిపెద్ది కార్తీక్,పొన్నోజు యశ్వంత్,నాల్లం శ్రీనివాస్, పస్తం సాంబ,శ్రీరంగం నవీన్,బురుగు శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్ బ్రెయిన్ డెడ్..

- చికిత్సకు లక్షలు ఖర్చు
- అభయహస్తం కోసం ఎదురుచూపు
- ఇబ్బందులు పడుతున్న విజయ శ్రీ టీచర్ కుటుంబం

**మిర్యాలగూడ, జనవరి : 19 (నేటి ఫోకస్ న్యూస్):**



మిర్యాలగూడ మండలం జంకుతండ గ్రామ పంచాయతీ పరిధిలోని కాలనీలో అంగన్వాడి టీచర్ గా పనిచేస్తూ ఆనారోగ్యానికి గురైన విజయశ్రీ బ్రెయిన్ డెడ్ అయింది. దీంతో చికిత్స కోసం హైద్రాబాద్ లోని కార్పొరేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స చేస్తున్న క్రమంలోనే బ్రెయిన్ డెడ్ అయిందని డాక్టర్లు చెప్పారు. చికిత్స కోసం ప్రతి రోజు లక్షల రూపాయలు ఖర్చు అవుతున్నాయి. పేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చులు భరించడం కష్టంగా మారింది. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేసి పేద అంగన్వాడి టీచర్ ప్రాణాలు కాపాడేందుకు ముందుకు రావాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ఆర్థిక సహాయం చేసే దయగల పుణ్యాత్ములు ఫోన్ పే నంబర్ 6304583270కు సహాయం చేయాలని వేడుకుంటున్నారు.

## మైనార్టీ గురుకులాల్లో దరఖాస్తులు చేసుకోవాలి...

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 19:**



తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల అండ్ జూనియర్ కళాశాలలో 2024 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఈనెల 18 నుండి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ వనజ తెలిపారు.శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వచ్చేనెల ఫిబ్రవరి 6 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు.ముస్లిం, క్రైస్తవులు, పార్సీలు,జైనులు, సిక్కులు, బౌద్ధులతో సహా నాన్ మైనార్టీ ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఐదో తరగతినుండి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలోనూ అడ్మిషన్ తీసుకోవచ్చని తెలిపారు. 5వ తరగతి,ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ముందుగా వచ్చిన ముస్లింలకు అవకాశం ఉంటుందని,6,7,8 తరగతులు ఖాళీలు ఉంటేనే మొదట దరఖాస్తు చేసుకున్న వారికి సీట్లు కేటాయిస్తారని, ఇంటర్ ఫస్టియర్ జనరల్ ఎంపీసీ, బైపీసీ లలో పదవ తరగతిలో మెరిట్ ఆధారంగా ఎంపిక చేస్తారన్నారు. నాన్ మైనార్టీ కోటాలలో లక్కీ డిఫ్ ద్వారా ఎంపిక చేస్తారని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వెబ్సైట్ www:tmreistelangana.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పూర్తి వివరాలకు 7995057928 సంప్రదించాలని కోరారు.

# చనిపోయిన ఆటోడ్రైవర్ కుటుంబాన్ని ఆదుకోవాలి

- పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి పొదిల రామయ్య

**నేటి ఫోకస్ న్యూస్, నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి, జయశంకర్ జనవరి 19**



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్న 50 లక్షల మంది రవాణా రంగా ఆటో కార్మికులకు వెంటనే ప్రత్యాయ మార్గాలు చూపించాలని తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పోదిల రామయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిన్న సాయంత్రం నాగర్ కర్నూల్ మండలం గగ్గలపల్లి గ్రామంలో ఎండి గులాం అనే ఆటో డ్రైవర్ ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఉరేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది దీనికి ప్రధాన కారణం తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడం అందులో భాగంగా మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఉచిత ప్రయాణం పెట్టడం వల్ల అతని యొక్క జీవనాధారం కోల్పోయి ఆటో నడవక కిస్తీలు కట్టలేక తీవ్రమైన ఇబ్బందులు పడి భార్యతో గొడవపడి ఇంట్లో ఎనిమిది గంటల ప్రాంతంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్చల పేరుతో కాలయాపన చేయకుండా ఆటో డ్రైవర్లకు వెంటనే ఉపాధి చూపించాలని అదేవిధంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కేరళ తరహా సహారియా తెలంగాణ రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలని 2019 మోటార్ వాహనాల చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## యువత ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి. జనవరి 19:** పద్దెనిమిది



సంవత్సరాలు నిండిన యువత ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.1 జనవరి2004 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతి యువకులు శని, ఆదివారాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం కింద ప్రతి బి ఎల్ ఓ తన పోలింగ్ కేంద్రంలో ఉంటారని అక్కడ ఫారం 6 తీసుకొని లేదా ఆన్లైన్ ద్వారా పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ లు సైతం తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు. ఓటరు జాబితాలో ఇప్పటికే రూపొందించిన పేర్లలో తప్పులు దొర్లితే లేక పోలింగ్ స్టేషన్ మార్చుకోవాలని అనుకుంటే ఫారం 8 ద్వారా మార్చుకోవచ్చని తెలిపారు.

# కేంద్ర మంత్రి మహేంద్ర నాథ్ పాండేను కలిసిన కలెక్టర్ ఉదయ్ కుమార్

**నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జయశంకర్ జనవరి 19:** కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండే నాగర్ కర్నూలు జిల్లా పర్యటనకు హాజరైన సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ స్థానిక హిమాలయ హోటల్లో ఆయనను మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి మంత్రి మహేంద్రనాథ్ పాండే ఆరా తీయగా, జిల్లాలో కేంద్ర పథకాల అమలు సమర్థవంతంగా జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. ముద్ర తదితర రుణాల అమలను మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ ప్రాంత పంటల సాగు పరిస్థితి గురించి కేంద్ర మంత్రి అడుగగా, నాగర్ కర్నూలు రైతాంగం పంటల సాగులో ఎప్పటికప్పుడు అధునాతన పద్ధతులు అవలంభిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో వరి సాగు ప్రధానమైనప్పటికీ, ఇతర మిశ్రమ పంటలను కూడా సాగు చేస్తారని వివరించారు. కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ ఆర్డీఓ రామ్ రెడ్డి ఉన్నారు.



# కృష్ణ ప్రసాద్ గౌడ్ అకాల మరణం తీరని లోటు

## ● డిఇఓ గోవిందరాజులు

**నేటి ఫోకస్ న్యూస్, నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జయశంకర్ జనవరి 19:** నాగర్ కర్నూల్ జిల్లా ఎస్ పి సి కార్యదర్శి, వ్యాయామ ఉపాధ్యాయుడు దుర్గం కృష్ణ ప్రసాద్ గౌడ్ ఆకస్మిక మరణం పట్ల నాగర్ కర్నూల్ డిఇఓ గోవిందరాజులు, డీఈఓ కార్యాలయ సిబ్బంది శుక్రవారం డిఈఓ కార్యాలయంలో సంతాపం వ్యక్తం చేసి ఆయన చిత్రపటానికి హృదయపూర్వక నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.....శుక్రవారం ఉదయం ఆయన హార్ట్ ఎటాక్ తో అకాల మరణం సంభవించడం జిల్లా విద్యా శాఖకు తీరని లోటు అన్నారు. ప్రసాద్ గాడు తన వృత్తిని అంకితభావంతో ప్రేమిస్తూ ఎంతోమంది క్రీడాకారులను తీర్చిదిద్ది ఉత్తమ క్రీడాకారులను రూపొందించేందుకు నాగర్ కర్నూలు జిల్లా మొదటి స్కూల్ గేమ్ ఫెడరేషన్ కార్యదర్శిగా తన విధులను సమర్థవంతంగా నిర్వహించి, జిల్లాలో పాఠశాల క్రీడలను బలోపేతం చేసేందుకు తను ప్రయత్నించారని చెప్పారు. డిఈవో కార్యాలయ విధుల్లో ఏ ఒక్క రోజు కూడా విధులకు గైర్హాజరు కాకుండా ప్రతి ఒక్కరితో స్నేహపూర్వకంగా ఉంటూ ప్రతి ఒకరి మనన్ని పొందిన వ్యక్తిగా ప్రసాద్ గౌడ్ ఉన్నారన్నారు. ఎస్ పి సి కార్యదర్శిగా ప్రభుత్వ పాఠశాలల్లో స్టేట్



పోలీస్ క్రెడిట్ ఏర్పాటుకు ఆయన ఏంతగానో తోడ్పాటున అందించారని సూచించారు. అందరూ ఉపాధ్యాయులతో ప్రతి ఒక్కరితో స్నేహపూరికంగా ఉంటూ తన మంచితనాన్ని చాటుకునేవారని ఈ సందర్భంగా ఆయన తో ఉన్నాఅనుబంధాన్ని ప్రతి ఒక్కరూ పాలుపంచుకొని, మంచి పేరు తెచ్చుకొని అకాలంగా మరణం చెందడం శోకకంఠంతో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు, డీఈఓ కార్యాలయ అధికారులు, సిబ్బంది, కేజీబీవీల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొని ప్రసాద్ గౌడ్ కు అంతిమ నివాళులర్పించారు.

## పంచాయితీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**మాడుగులపల్లి జనవరి : 19**
**(నేటి ఫోకస్ న్యూస్):** పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని అదేవిధంగా కనీస వేతనం అమలు చేయాలని గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 51 రద్దు చేసి పంచాయతీ కార్మికులకు ప్రమాద బీమా కల్పించాలని కోరుతూ శుక్రవారం మాడుగులపల్లి మండల పరిధిలో ఉన్నటువంటి 28 గ్రామపంచాయతీలకు సంబంధించి పంచాయతీ కార్మికులు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో మండల పంచాయతీ కార్మికుల అధ్యక్షుడు కొండేటి నరసయ్య, వెంకన్న, శ్రీను, రవీందర్, సైదులు, రాజశేఖర్ రెడ్డి, గణేష్, యాదమ్మ, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



## పీహెచ్‌సీని సందర్శించిన జెడ్పీ చైర్మన్

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర జనవరి 19:**
గ్రామస్తులు ఆసుపత్రి చుట్టూ ప్రహరీ గోడ మంజూరు చేయవలసిందిగా కోరడం జరిగింది. అనంతరం బిఆర్ఎస్ గ్రామ పార్టీ నాయకులు బుల్లెద్దుల సుందర్ రావు అనారోగ్యంతో ఉండడంతో వారిని పరామర్శించినారు. అనంతరం మర్లపాడు మాజీ సర్పంచ్ వేల్పుల గంటయ్య అనారోగ్యంతో ఉండటం తో వారి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారులు మొదలగు వారు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

● విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించిన మల్లు నందిని విక్రమార్క

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్, మధిర జనవరి 19:**
విజయవాడలోని ఇంద్ర కీలాద్రిపై వేంచేసి ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో తెలంగాణ రాష్ట్రం ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క శుక్రవారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ కమిషనర్ వాణి మోహన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రంగా హనుమంతరావు, కౌన్సిలర్ కోన ధనికుమార్,సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ నెహ్రూ, గుర్రాల శ్రీనివాస్ రెడ్డి, టీవీ రెడ్డి, నిడమనూరు వంశీకృష్ణ,తన్నీరు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని అన్ని విద్యాసంస్థల్లో జరుపుకోవాలి

● జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి. జనవరి 20:** జనవరి 25న జరిగే 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని అన్ని విద్యాసంస్థల్లో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈసారి జాతీయ ఓటరు దినోత్సవానికి 'నథింగ్ లైక్ ఓటింగ్ ఐ ఓట్ ఫర్ షోర్' అనే నామకరణం చేసినట్లు ఆయన తెలిపారు. ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రజలందరికీ తెలిసే విధంగా అవగాహన కల్పించేందుకు విద్యార్థులు దివ్యాంగులకు భాగస్వామ్యం కల్పిస్తూ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఓటు ప్రాముఖ్యతపై విద్యాసంస్థల్లో చర్చలు పోటీలు డ్రాయింగ్ స్కిట్ పాటల పోటీలు పెయింటింగ్ వ్యాసరచన వంటి పోటీలను నిర్వహించాలని ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి, జిల్లా విద్యాధికారికి ఆదేశాలు జారీ చేశారు. జాతీయ ఓటరు దినోత్సవ వేడుకల సందర్భంగా తీసిన ఫోటోలు వీడియోలను సోషల్ మీడియాలో అప్లోడ్ చేయించాలని కోరారు. కోవిడ్ 19 మార్గదర్శకాల అనుసారం నిర్వహిస్తూ 25వ తేదీన విద్యాసంస్థలు ప్రభుత్వ శాఖలు పిఎస్ యు లు జిల్లా అధికారులు కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది ఓటరు దినోత్సవం ప్రతిజ్ఞ నిర్వహించాలని తెలిపారు. దివ్యాంగులు మహిళలు సీనియర్ సిటిజెన్లు సమాజంలోని బడుగు బలహీన వర్గాలను జాతీయ ఓటరు దినోత్సవ వేడుకల్లో భాగస్వాములను చేయాలని సూచించారు.



## భారత్ బెంజ్ టిప్పర్లు సీజ్



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జనవరి 20:** పెద్దమందడి మండల పరిధిలోని మద్దిగట్ల చెరువు నుండి గురువారం రాత్రి అనుమతి లేకుండా మట్టి తరలిస్తున్న 3 భారత్ బెంజ్ టిప్పర్లను సీజ్ చేసి మైనింగ్ అధికారులకు అప్పగించినట్లు ఎస్సై హరిప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో అనుమతి లేకుండా ఎవరైనా ఇసుక లేదా మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వాహనాలు నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి జనవరి 20:**
వాహనదారులు తమ వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించి మోటార్ వాహన చట్టాలకు లోబడి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్టీవో అవినాష్ నాయక్ తెలిపారు. 35 వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జిల్లా ఆర్టీవో కార్యాలయంలో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. డ్రైవింగ్ లైసెన్సులు, వాహనాల రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వారికి పోస్టర్లు అందించి రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశముంటుందని సూచించారు. కార్యక్రమంలో కార్యాలయ ఏవో సాబేర భాను తదితరులు పాల్గొన్నారు.



# అడవి జంతువులను హింసిస్తే నేరమే : జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్



**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ జనవరి 19**

జంతువులు, వన్యప్రాణుల పట్ల కరుణ తో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ సూచించారు. జనవరి 14 నుండి 31వ తేదీ వరకు జరుగుచున్న జంతు సంక్షేమ పక్షోత్సవాల్లో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జంతుసంక్షేమ సంస్థ చైర్మన్ / జిల్లాకలెక్టర్ అధ్యక్షతన పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జంతువులను హింసించడం వాటిని బహిరంగంగా వదించటం, వన్యప్రాణులను వేటాడటం వంటివి నేరంగా పరిగణిస్తామని హెచ్చరించారు. జంతువులు, వన్యప్రాణుల పట్ల కరుణ చూపించాలని ఎక్కడైన దొరికిన అటవీ శాఖ వారికి అప్పగించడం, అడవిలో వదిలేవేయడం చేయాలని తెలిపారు. పెంపుడు జంతువులకు ఎప్పటికప్పుడు రోగనిరోధక టీకాలు ఇప్పించాలని సూచించారు. మాంసానికి ఉపయోగించే మేకలు, గొర్రెలు వాటిని బహిరంగ ప్రదేశాల్లో కాకుండా స్లాటర్ కేంద్రాల్లోనే వధించాలని అదికూడా వైద్య పరీక్షలు నిర్వహించి ఎలాంటి అనారోగ్యంతో లేదని డాక్టర్ ద్వారా ధ్రువీకరణ పొందాకే వధించాలి అన్నారు . వీధి కుక్కలను నియంత్రించడానికి ఏ.బి.సి కేంద్రం నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని, స్లాటర్ హౌస్ ( జంతు వధ శాల) వెంటనే నిర్మించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. రోడ్లపై జంతువులను వదిలితే వాటిని ఒకచోట ఉంచేవిధంగా బందెలదొడ్డి ఏర్పాటు చేయాలని, రోడ్డు పై జంతువులను వదిలేసిన యజమానులకు జరిమానా విధించాలన్నారు. జరిమానా కట్టడానికి ముందుకురాని పక్షంలో నామమాత్రపు రుసుము తీసుకొని ఇతరులకు ఇచ్చేయాలని సూచించారు. ఇరుకుగా ఎక్కువ జంతువులను తరలిస్తే గుర్తించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. పెంపుడు జంతువులను అమ్మడం కొనడం నేరమని అందుకు రిజిస్టర్ చేసుకొని అనుమతి ప త్రం పొంది ఉండాలని తెలియజేసారు. పెంపుడు జంతువులను ప్రేమించే విధంగా పిల్లలకు ఆసక్తి కలగడానికి పాఠశాలల్లో వ్యాస రచన పోటీలు నిర్వహించాలని డి.ఈ.ఓ ను ఆదేశించారు. వేసవి కాలంలో పశువులకు నీటి అవసరం ఎక్కువగవుంటుంది కాబట్టి గ్రామ పంచాయతీ లలో ఉన్న అన్ని పశువుల నీళ్ళ తొట్ల ను నీటితో నింపేవిడంగా చర్య తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు .ఈ సమావేశంలో జిల్లా పశు సంవర్ధక అధికారి డా %అ%జి.వి. రమేష్, ఆర్.టి.ఓ ఎర్రి స్వామి, మున్సిపల్ కమిషనర్, నాగర్ కర్నూల్ జంతు సంక్షేమ సంస్థ ఉపాధ్యక్షులు భూపాల్ రెడ్డి, మెంబర్లు మార్కెటింగ్ అధికారిణి ఎ బాలమని, డి.ఈ.ఓ గోవిందరాజులు, డి పి ఓ కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ దరఖాస్తుల పరిశీలన పూర్తి చేస్తాం...





**మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 19:**

ఓటర్ జాబితాలో పెండింగ్ దరఖాస్తుల పరిశీలన చేపట్టామని, త్వరితగతిన పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్ నివేదించారు. శుక్రవారం ఐ డి ఓ సి లోని వీడియో కాన్ఫరెన్స్ లో హైదరాబాద్ నుండి చీఫ్ ఎలక్షన్ కమిషనర్ వికాస్ రాజ్ ఎలక్షన్ కమిషనర్లు లోకేష్ కుమార్ సర్ఫరాజులతో కలిసి జిల్లా కలెక్టర్లతో ఓటర్ల జాబితా పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ..పార్లమెంట్ ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ఓటర్ల జాబితాలో జిల్లాలో ఉన్న పెండింగ్ లో ఉన్న 4336 దరఖాస్తులను తక్షణం పరిశీలన చేపట్టి పరిష్కరిస్తామన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శింపజేసి పరిష్కారం చేపడతామన్నారు. అలాగే జనవరి 25 జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పాఠశాలల్లో వ్యాసరచన వక్తృత్వం చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహిస్తామని గెలుపొందిన వారికి బహుమతులు అంద చేస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజు మాట్లాడుతూ..అత్యధికంగా ఓటు హక్కు ఉపయోగించుకున్న వృద్ధులను ఘనంగా సన్మానించుకోవాలని అదే విధంగా యువ ఓటర్లకు ఏపిక్ కార్డులు అందజేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డేవిడ్ ఆర్డీవోలు అలివేలు నరసింహారావు డిఆర్డిఏ పిడి సన్యాసయ్య పంచాయతీ అధికారి హరిప్రసాద్ ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శనివారము జరిగే ప్రజావాణి కార్యక్రమం వాయిదా

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ జనవరి 19**

అచ్చంపేట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్) లో జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్టు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వర్గాలు వెల్లడించాయి దీని గల కారణము అచ్చంపేట పట్టణంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ పర్యటన కారణంగా వాయిదా వేస్తున్నట్లు సమాచారం ఈ విషయాన్ని ప్రజావాణికి వచ్చే అచ్చంపేట నియోజకవర్గం ప్రజలు గమనించ వలసిందిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ వర్గాలు తెలియజేయడం జరిగింది.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**మిర్యాలగూడ జనవరి : 19 (నేటి ఫోకస్ న్యూస్) :** మిర్యాలగూడ పట్టణం 16వ వార్డుకు చెందిన పగడాల ఈదయ వయస్సు 60 సంవత్సరాలు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ స్వర్గస్తులైనారు.. అదేవిధంగా దామరచర్ల మండలం వాడపల్లి గ్రామానికి చెందిన ముడి ఇజ్రాయిల్ వయస్సు 58 సంవత్సరాలు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదు నందు చికిత్స పొందుతూ మృతి చెందారు.. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు ఇరువురి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు.. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## 22న సెలవు కోరుతూ మండల విద్యాధికారికి తపస్ వినతి

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ జనవరి 19**



సుమారు 500 సంవత్సరాల నుండి భారత ప్రజలు ఎదురుచూస్తున్న అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఈనెల 22వ తేది సోమవారం రోజు ప్రతి ఇంటిలో మరియు అన్ని గ్రామాలలో పండుగ వాతావరణంతో సంబరాలు జరుపుకుంటున్న శు భ తరుణంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అచ్చంపేట, బల్మూర్,ఉప్పునుంతల మండలాల విద్యాధికారి రామారావు కి ఆయా మండలాలలో గల ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ఈ విషయాన్ని ఉన్నత అధికారులకు తెలియజేసి తన వంతు కృషి చేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అరవిందరావు, జిల్లా కార్యదర్శి జగదీశ్వర్, జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్, రాంగోపాల్ గౌడ్ అచ్చంపేట, బల్మూర్, ఉప్పునుంతల తపస్ అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు గోవర్ధన్, నాచ, రమేష్ రాథోడ్, సతీష్ కుమార్, ఆంజనేయులు, రాజేష్ మరియు సభ్యులు మంద రమేష్ ,లోకేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు